నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతు పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు...
ఐబీపీ పెట్రోల్ పంప్, 7బీ గ్రౌండ్, ఎస్‌బీఐ బ్యాంక్, ఎస్ఎస్ఆర్ లైబ్రరీ, ఎంబీ హట్, క్రీడా, న్యూ అండ్ ఓల్డ్ అర్చన, సంతోష్‌నగర్ వాటర్‌వర్క్స్, ఐఎస్‌సదన్ రోడ్, ధోబీఘాట్, భానునగర్, హైదరాబాద్ హౌజ్, సైదాబాద్ మెయిన్‌రోడ్, యాయా పాషా మజీద్, అన్నా డైయిరిఫామ్, ముంతాజా కాలనీ, భానునగర్, ఫాజిల్ మజీద్, టర్నింగ్ పాయింట్ స్కూల్, క్రీడారోడ్, మన్సూర్ మజీద్

' మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు...
కార్నర్ టీ పాయింట్, గాంధీ కా పుత్లా, మస్కతి పార్క్, మినాజ్ బేకరి, గౌస్ డైయిరి, డెక్కన్ ఫంక్షన్‌హాల్, సలార్ నగర్, షాన్‌బాగ్ ఫంక్షన్‌హాల్, ఆర్‌కే హోటల్, మొగల్ టీ పాయింట్, కుమ్మరవాడి, జ్యోతిబాగ్, రజా నగర్, ఐఎస్‌సదన్ మెయిన్‌రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ తెలిపారు.

కార్పొరేటర్‌కు కేంద్ర మంత్రి పరామర్శ



జంగం శ్వేతమధుకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి కుటుంబాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. కార్పొరేటర్ తండ్రి బద్దం సుధాకర్‌రెడ్డి గత నెల 30న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలియడంతో శుక్రవారం సైదాబాద్ కాలనీలోని కార్పొరేటర్ ఇంటికి వచ్చిన ఆయన కార్పొరేటర్ కుటుంబసభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జాగృతి ఆధ్వర్యంలో 10న ఔషధ మొక్కల పంపిణీ

వనస్థలిపురం: కార్తీక క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న వనస్థలిపురం గణేష్ దేవాలయం సమీపంలోని మొదటి ముద్ద ఫలహారశాల వద్ద ఔషధ మొక్కల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు భావన శ్రీనివాస్, శ్రీరంగనాథ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఉసిరి, తులసి, గోరింటాకు, గుండు మల్లెపూలు, మందార, మారేడు, మనీ ప్లాంట్, రణపాల తదితర ఔషధ మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

బధిర విద్యార్థులకు అన్నదానం



అన్నం వడ్డిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

మలక్‌పేట: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ చేకోలేకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఫిన్ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అన్నదానం చేశారు. సలీంనగర్ చౌరస్తాలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మూసారంబాగ్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్‌గౌడ్, ఓల్డ్‌మలక్‌పేట అధ్యక్షుడు షకీల్ హైమ్మద్, చవుని అధ్యక్షుడు షాహేద్, ఆజంపుర రాహుల్ సింగ్, నాయకులు షకీల్, యాదిలాల్, మధు, కృష్ణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలలో అంతర్గత రోడ్ల మరమ్మతుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి, కాలనీ వాసులు రాముయాదవ్, నారాయణ, శ్రవణ్, రాఘవేంద్ర, అనిరుద్, పవన్, సందీప్ తదితరులు ఉన్నారు.

సీనియర్ సిటిజన్ ఫోరమ్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజన యాత్ర



కార్తీక వన భోజన యాత్రలో పాల్గొన్న సీనియర్ సిటిజన్‌లు

నాగోలు: న్యూ నాగోల్ సీనియర్ సిటిజన్ ఫోరమ్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం న్యూ నాగోలు నుంచి శంకర్‌పల్లిలోని బ్రహ్మసూత్ర మరకత లింగ శివాలయ వరకు కార్తీక వన భోజన యాత్ర చేశారు. మరకత లింగానికి అభిషేకం చేయడం ఆనందంగా ఉందని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు డా. కొమర్రాజు జ్ఞాన కుమార్, న్నాల శ్రీరాములు, సంజీవరాణి, ఆశాలత, శ్యామల, కళావతి, పరశురామ్, తిమ్మారెడ్డి, సమ్మయ్యచారి, డా.శ్యామల, వసంతలక్ష్మి, ఇందిరా శర్మ, పరమట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఛట్‌పూజల్లో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలోని నిమజ్జనకొలనులో..

భక్తి శ్రద్ధలతో ఛట్ పూజలు

మన్సూరాబాద్: ఉత్తర భారత నాగరిక్ సంఘ్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలోని కోనేరులో శుక్రవారం ఛట్ పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రోజంతా ఉపవాసం చేసి కోనేరులో పండ్లు, దీపాలు వదిలి పూజాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నిర్వాహకులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, శ్రవణ్‌కుమార్, గోవిందరాటి, అమర్జీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌లో...
మానవ కల్యాణ్ సేవా సంఘం ఆధ్వర్యంలో మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలనులో నిర్వహించిన ఛట్ పూజా కార్యక్రమానికి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మనోహర్‌సింగ్, ఆర్‌కే కటారియా, రాజీవ్‌వర్మ, ఉమేష్‌గుప్తా, రాజ్‌కుమార్ పాండే, కైలాష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనలో పేర్లు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

నాగోలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన కార్యక్రమంలో బ్రాహ్మణులందరూ నమోదు చేసుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య(టీబీఎస్ఎస్ఎస్) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర మూర్తి అన్నారు. శుక్రవారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కొత్తపేటలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ కుల గణనలో ఉప శాఖలకు అతీతంగా బ్రాహ్మణుల సంఖ్యా బలం నిరూపించుకునే అవకాశం ఆసన్నమైందన్నారు. సమాజంలో బ్రాహ్మణుల సంఖ్యా బలం నిరూపించుకుని అన్ని రంగాల్లో బ్రాహ్మణులకు గుర్తింపు సాధించేందుకు, బ్రాహ్మణ బంధుమిత్రులందరూ కులగణన కార్యక్రమంలో ఉప శాఖల ప్రస్తావన కాకుండా కేవలం బ్రాహ్మణ కులంగా మాత్రమే నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బానగిరి నాగరాజు, కోశాధికారి రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

చాదర్‌ఘాట్: మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో డ్రైనేజీ పొంగి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరలో స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ మల్లేషం అన్నారు. శుక్రవారము మలక్‌పేట గంజిలోని డ్రైనేజీ సమస్యపై తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ ఫిర్యాదుపై ఆయన మార్కెట్‌ను సందర్శించారు. అంతకు ముందు ఆయన గ్రేడ్-1 అధికారి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎస్ దామోదర్, గ్రేడ్-1 అధికారి చిలుక నర్సింహారెడ్డి, వ్యాపారస్తులు రవికాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాలన ఆదర్శనీయం

వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న వీరయ్య

హుడాకాంప్లెక్స్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జీవితం తెలంగాణ ఉద్యమకారులకు, నూతన రాజకీయ అధ్యయనానికి ఆదర్శనీయమని వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శుక్రవారం సరూర్‌నగర్‌లోని అంధ బాలికల వసతిగృహంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలకు వీరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్టీఆర్, వైఎస్సార్ తరువాత ఆ స్థాయిలో ప్రజారంజక పాలనతో సామాజిక విప్లవాత్మకమైన అభివృద్ధితో రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోవడం ఖాయమన్నారు. తన పుట్టినరోజున మూసీ వెంట పాదయాత్ర చేయడం చరిత్రలో సువర్ణ అధ్యాయమని అన్నారు. దశాబ్దాలుగా నల్లగొండ జిల్లా ప్రజలు మూసీ కలుషిత నీటితో ఆరోగ్యాలు క్షీణించి అనారోగ్యాలతో, కలుషిత పంటలతో ఇబ్బందులు పడుతున్నారని వారి గోస తీర్చేందుకు కంకణం కట్టిన రేవంత్‌రెడ్డికి నల్లగొండ బిడ్డగా ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. కోర్టు ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్, నిరుద్యోగ దివ్యాంగ యువత కోసం జాబ్ పోర్టల్‌ని ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. అనంతరం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, బ్లైండ్‌హాస్టల్ విద్యార్థులతో కలిసి వీరయ్య కేక్ కట్ చేశారు.

ప్రేమ పేరుతో బాలికపై లైంగిక దాడి

నిందితుడిపై కేసు నమోదు

సైదాబాద్: ఓ యువకుడు ప్రేమ పేరుతో నమ్మించి బాలికను మోసం చేసిన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. సైదాబాద్ పీఎస్ పరిధిలోని బస్తీలో నివసించే చెందిన బాలిక (14)కు ఓ యువకుడితో పరిచయం ఉంది. ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించిన అతను ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక గర్భవతి కావడంతో ఇరు కుటుంబాలు రాజీకి యత్నించాయి. దీనిపై సైదాబాద్ పోలీసులకు సమాచారం అందడంతో వారు బాలిక నుంచి ఫిర్యాదు స్వీకరించి నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

రేషన్ బియ్యం స్వాధీనం

నాగోలు: అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి..బీహార్‌కు చెందిన కుందన్ కుమార్ నగరానికి వలస వచ్చి సరూర్‌నగర్ ఇంద్రహిల్స్ కాలనీలో ఉంటూ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతను సరూర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు. దీనిపై సమాచారం అందడంతో సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డి, ఎస్ఐ గంగాధర్‌రెడ్డి శుక్రవారం కుందన్‌కుమార్ నివాసంపై దాడి చేసి అక్రమంగా ఆటోలో నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

నాగోలు: ఎల్‌బీనగర్ పరిధిలోని పలు హోటళ్లలో జీహెచ్ఎంసీ, ఫుడ్‌సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిల్వ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్న అధికారులు హోటళ్ల నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అధికారుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. నాగోలు సాయినగర్ కాలనీలోని లక్కీ రెస్టారెంట్‌లో గురువారం రాత్రి తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు రెస్టారెంట్‌కి చెన్ ఆపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. పాడైన కూరగాయలు, చికెన్, ఉపయోగిస్తున్నట్లు నిర్ధారించిన అధికారులు రెస్టారెంట్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. ఎల్‌బీనగర్‌లోని వివిధ హోటళ్లలో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించారు.

అనారోగ్యంతో బాధపడుతూ..

వ్యక్తి ఆత్మహత్య



రమేష్ (ఫైల్)

నాగోలు: అనారోగ్య కారణాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. నాగోలు పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. తట్టిఅన్నారం ప్రాంతానికి చెందిన రమేష్(64)కు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్నకుమారుడు ఆదిబట్లలో నివాసం ఉంటున్నాడు. కొన్ని రోజులు పెద్ద కుమారురి వద్ద, మరి కొన్ని రోజులు చిన్న కుమారుడి వద్ద ఉండేవాడు. గత కొన్ని రోజులుగా అతను అనారోగ్యంతో బాధపడుతున్న అతను.ఈ నెల 1న రమేష్ తట్టిఅన్నారంలోని పెద్ద కుమారుడు సంతోష్ ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఇంట్లో ఒంటరిగా ఉన్న రమేష్ చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాట రూ. 27, వంకాయ రూ. 50, బెండ రూ. 45, పచ్చిమిర్చి రూ. 28-35, కాకర రూ. 32, బీర రూ. 28-42, క్యాబేజి రూ. 33, ఫ్రెంచి బీన్స్ రూ. 60, క్యారెట్ రూ. 70, దొండ రూ. 23-28, చిక్కుడు రూ. 40-65, గోకర రూ. 40, బీట్‌రూట్ రూ. 47, క్యాప్సికం రూ. 65, ఆలు రూ. 39, దోస రూ. 35, సొర రూ. 15, పొట్ల రూ. 18, ఉల్లిగడ్డ రూ. 45, చామగడ్డ రూ. 35.
గమనిక: ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

పార్కులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పార్కులో పర్యటిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: పార్కుల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్ 3లోని హెచ్ఎండీఏ పార్కును పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్కులలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కాలనీ వాసులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాయినికేతన్, ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్, నాయకులు శ్యామ్ కుమార్, బీఎంరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ వార్షికోత్సవం



వార్షికోత్సవంలో పాస్టర్లు, చర్చి సభ్యులు

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ సలీంనగర్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ 28వ, వార్షికోత్సవం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాస్టర్ బిషప్ సాలోమన్ జోబ్స్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసు క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలన్నారు. కార్యక్రమంలో మినిస్ట్రీస్ నిర్వాహకుడు పాస్టర్ రెవరెండ్ డాక్టర్ కూనదొడ్డి యిర్మియా, సిస్టర్ సదమాల, క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షుడు జరూసలేము మత్తయ్య, మలక్‌పేట నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యం అబ్రాహం, పాస్టర్ సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పగిలి నీరు వృథా



సైదాబాద్: పైప్‌లైన్ మరమ్మతు పనుల్లో అనుకోని ఘటన చోటుచేసుకుంది. పనులు నిర్వహిస్తుండగా పొరపాటున పైప్‌లైన్ పగలటంతో మంచినీరు రహదారిపై వరదలా పారడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... మూసారాంబాగ్ డివిజన్ పరిధి దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారి సమీపంలోని భవానీనగర్ కాలనీ రహదారిపై శుక్రవారం వాటర్‌వర్క్స్ సిబ్బంది మరమ్మతు పనులు మొదలు పెట్టారు. పైప్‌లైన్ పనుల కోసం జేసీబీతో తవ్వుతుండగా వాటర్ పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు ఎగిసిపడ్డాయి. పెద్దఎత్తున తాగు నీరు వృథాగా రహదారిపై పారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాటర్‌వర్క్స్ సిబ్బంది పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



ప్రత్యేక పూజలు చేస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి, రామ్మోహన్‌గౌడ్

చంపాపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌తో కలిసి కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీపాల్‌రెడ్డి, భద్రీనాథ్, జైపాల్‌రెడ్డి, మంజుల, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ
సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చంపాపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ స్వామివారి ఆలయ మాజీ చైర్మన్ నల్లా రఘుమారెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ సేవాదళ్ చైర్మన్ మిద్దెల జితేందర్‌తో కలిసి నోట్ పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుమలేష్, నిషీకాంత్‌రెడ్డి, లక్ష్మణ్, రాజశేఖర్‌రెడ్డి, చింటు, గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న నల్లా రఘుమారెడ్డి, మిద్దెల జితేందర్

కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం



సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

- కుల గణనపై బీసీ సంఘాల హర్షం
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మలక్‌పేట: కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీ కుల గణన చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం బీసీ, ఆరె కటిక సంఘం నాయకులతో కలిసి మలక్‌పేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారి బీసీ కుల గణనకు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఆరెకటిక సంఘం హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు యశ్వంత్‌రావు, ప్రధాన కార్యదర్శి రమేష్, నాయకులు లింగాల శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్, రాహుల్‌సింగ్, సాహేద్, షకీల్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంపై విద్యుత్ వైర్లను తొలగించండి



ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న బాబు శ్రీనివాస్

చాదర్‌ఘాట్: ఆలయం పై నుంచి వెళుతున్న విద్యుత్ తీగలను తొలగించాలని కాంగ్రెస్ నాయకుడు బాబు శ్రీనివాస్ విద్యుత్ అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం మలక్‌పేట ఏఈకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లోని మహంకాళి ఆలయం పై నుండి వెళుతున్న కరెంట్ తీగలు భక్తులకు ప్రమాదకరంగా మారాయన్నారు. ఆలయం వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

పేదలకు అండ సీపీఐ జెండా

- సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి
- సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య..



మాట్లాడుతున్న జంగయ్య

నాగోలు: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 26న ఘనంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శుక్రవారం సీపీఐ సరూర్‌నగర్ మండల సమితి కౌన్సిల్ సమావేశం కొత్తపేట డివిజన్ న్యూ నాగోలు కాలనీలోని ఎస్ ఏ డాంగే భవన్‌లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జంగయ్య మాట్లాడుతూ సీపీఐకి దేశంలో ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటం నుంచి నేటి తెలంగాణ పోరాటం వరకు సీపీఐ ప్రజలకు పక్షాన నిలబడి పోరాటాలు చేసిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే పార్టీ సీపీఐ అన్నారు. పార్టీ 100 వ వార్షికోత్సవాలను అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ మండలంలో భూ పోరాటాలు నిర్వహించి అనేక బస్తీలు ఏర్పాటు చేసిన ఘనత సీపీఐకి దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నందున సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని వాటిని అదుపు చేయాలని కోరారు. పార్టీ నాయకులు మండలంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి మాట్లాడుతూ మండలంలో పార్టీ సభ్యత్వాన్ని డిసెంబర్ 31 వరకు పూర్తి చేసుకుని జిల్లా కేంద్రానికి పంపించాలన్నారు. మండలంలో తరచూ శాఖ సమావేశాలు ఏర్పాటు చేసుకొని పోరాటాలకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాతరాజు నర్సింహ, సామిడి శేఖర్ రెడ్డి, కందుల సుధాకర్, కమలమ్మ శివ, క్రాంతి, వినోద్, మదిలేటి, ఇదిరీస్ బాయ్, యాదగిరి, స్వామి, మీసాల స్వామి,ఎల్లమ్మ,రమణ, చంద్రశేఖర్, లక్ష్మి, సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.